మనోవేదనతో.. యువకుడి ఆత్మహత్య

మేడ్చల్, మార్చి 26 : ఉద్యోగం లేదన్న మనోవేదనతో ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీసాయి ఐశ్వర్య కాలనీకి చెందిన కాసాని నర్సింహా రావు కుమారుడు నితిన్ (23)కు సరైన ఉద్యోగం దొరకకపోవడంతో కొన్ని నెలలుగా మనోవేదనకు గురవుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి తన బెడ్ రూమ్‌లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

SBI లక్ష్మీనగర్ శాఖ-20801
గోదావరిఖని-505209

(రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **18.01.2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **18.01.2024** నాటికి **రూ. 84,77,336/- (ఎనభై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు 19-01-2024 నుండి వడ్డీ & ఖర్చులను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలు: 1. శ్రీ మల్లపల్లల వంశీ విద్యానంద్, తండ్రి శ్రీ ఎం. సదాశివ్, 2. శ్రీమతి దేవరకొండ కరుణ కుమారి, భర్త ఎం. వంశీ విద్యానంద్,** ఇం.నం. 21-2-108/4, మార్కండేయ కాలనీ, గోదావరిఖని-505209, ఆస్తి: ఫ్లాట్ నం. G-1002, 10వ అంతస్తు, G-బ్లాక్, రెయిన్‌బో విస్టాస్@రాక్ గార్డెన్, మూసాపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ మరియు **హామీదారు : శ్రీ తనగుల నర్సింహస్వామి, తండ్రి విశ్వనాథం,** ఇం.నం. 21-2-108/3, మార్కండేయ కాలనీ, గోదావరిఖని, **A/c No: 62402586031 H/L, 37375764397 టాప్ అప్** వారిని కోరుతున్నారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **21.03.2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **18.01.2024** నాటికి **రూ. 84,77,336/- (ఎనభై నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** + ఆ తరువాత చెల్లించిన ఏవైన మొత్తాన్ని తగ్గించుకొని దానిపై వడ్డీ మరియు ఖర్చులు కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జీకు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 1373/2015, తేదీ: 06-02-2015 ప్రకారం **శ్రీ మల్లపల్లల వంశీ విద్యానంద్, తండ్రి శ్రీ ఎం. సదాశివ్ మరియు శ్రీమతి దేవరకొండ కరుణ కుమారి, భర్త ఎం. వంశీ విద్యానంద్** పేరున ఉన్న, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, GHMC కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని బాలానగర్ రెవెన్యూ మండలం, **మూసాపేట్ గ్రామం** వద్దగల సర్వే నం.లు 81,101/1,101/2,102, 108 నుండి 112 (81/A, 81/B,81/C,101/1-A,101/1-B,101/1-C, 101/2, 102,108/A,108/ B,108/C,109/ A,109/B, 109/C, 110/B, 110/B,110/C,111/A,111/B, 111/C, 112/A, 112/B & 112/C)లోని 49,765.92 చ.మీటర్లు లేదా 59,457.49 చ.గజాల విస్తీర్ణపు మొత్తం భూమిలో రోడ్డు వెడల్పు కొరకు ప్రభావితమైన 2,995.69 చ.మీటర్ల విస్తీర్ణపు భూమి ఏరియా, 52,761.61 చ.మీటర్లు లేదా 63,065.2 చ.గజాల విస్తీర్ణపు ఆస్తి మొత్తంలో 37.834 చ.గజాలకు సమానమైన అవిభాజ్య వాటా భూమితో కలిపి "రెయిన్‌బో విస్టాస్@ రాక్ గార్డెన్"గా పిలువబడే రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో రెండు కార్ పార్కింగ్ ప్రదేశాలతోపాటు (Jade) G-బ్లాక్‌లోని 10వ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. G-1002గల కామన్ ఏరియాలతోపాటు సూపర్ బిల్టప్ ఏరియా 2160 చ.అడుగులు విస్తీర్ణపు ఫ్లాట్ యావత్తూ. **అపార్ట్‌మెంట్ సరిహద్దులు :** ఉత్తరం: రెయిన్‌బో విస్టాస్, దక్షిణం: విక్రయదారుకు చెందిన ఆస్తి, తూర్పు: విక్రయదారుకు చెందిన ఆస్తి, పశ్చిమం: విక్రయదారుకు చెందిన ఆస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ ,తూర్పు: కారిడార్, పశ్చిమం: ఖాళీ.

ప్రదేశం: రామగుండం
తేది: 21.03.2024
అభీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెల్‌ఫోన్ టవర్ కేబుల్ చోరీ చేస్తున్న..

అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా అరెస్టు

రూ.60 లక్షల సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): సెల్‌ఫోన్ టవర్‌కు సంబంధించిన కేబుల్, రేడియో రిమోట్ హెడ్స్, రిమోట్ రేడియో యూనిట్స్, బేస్ బాండ్ యూనిట్స్‌ను దొంగిలిస్తూ తప్పించుకు తిరుగుతున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా గుట్టును నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ ముఠాకు చెందిన 9 మంది సభ్యులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.60 లక్షల విలువజేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ రశ్మీపెరుమాళ్ కేసు వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లాకు చెందిన బనావత్ నాగరాజు(23), మలోత్ నగేశ్ అలియాస్ వరుణ్(24) చదువు పూర్తయిన తరువాత ఉపాధి కోసం నగరానికి వచ్చి, ఎల్బీనగర్‌లో ఉంటున్నారు. ఇద్దరు కలిసి ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లో టవర్ రిగ్గర్‌గా చేరారు. అంతే కాకుండా.. ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సబ్ కాంట్రాక్టర్ జె.వెంకటరమణ వద్ద కూడా పనిచేస్తున్నారు. అయితే, వ్యసనాలకు అలవాటు పడిన నిందితులు సులభంగా డబ్బు సంపాదించేందుకు రిమోట్ రేడియో యూనిట్స్, ఎయిర్‌టెల్‌కు చెందిన సెల్‌ఫోన్ టవర్స్ బేస్ బాండ్స్, కేబుల్ వైర్లను తమ అసిస్టెంట్ ఇంజినీరైన అశోక్‌తో కలిసి ఖైరతాబాద్, కాచిగూడ, ఎస్ఆర్ నగర్, మధురానగర్, మీర్‌పేట, వనస్థలిపురం, నాగోల్, హయత్‌నగర్, శంషాబాద్, బాలానగర్ తదితర ప్రాంతాల నుంచి దొంగిలించారు. దొంగిలించిన సొత్తును సరూర్‌నగర్‌కు చెందిన చుక్కొలు శివ(22)కు విక్రయించారు. అనంతరం శివ ఆ సొత్తును కంప్యూటర్ స్క్రాబ్ వ్యాపారం చేసే యూపీకి చెందిన దిల్షాద్ మాలిక్(24), చాంద్ మాలిక్(29), షహర్యాన్ మలిక్(20), సోహెల్ మలిక్(20)కు విక్రయించాడు. ఈ దొంగ సొత్తును యూపీ ముఠా తిరిగి అవసరమున్న వారికి విక్రయించింది. ఈ మేరకు సమాచారం అందుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును కాచిగూడ పోలీసులకు అప్పగించారు.

జియో నెట్‌వర్క్ కేసులో..

నల్గొండ జిల్లాకు చెందిన నీరుడు చైతన్య(33), లవూరి రవి నాయక్(27) ఉపాధి కోసం నగరానికి వచ్చి ఎల్బీనగర్, వనస్థలిపురం ప్రాంతాల్లో ఉంటున్నారు. ఇద్దరు కలిసి జియో నెట్‌వర్క్‌లో టవర్ టిగ్గర్స్‌గా చేరారు. కొన్ని రోజుల తరువాత రవినాయక్ ఉద్యోగం మానేసి, ఆటో నడపడం మొదలు పెట్టాడు. కాగా, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో చైతన్య తన పాత ఉద్యోగి రవితో కలిసి రిమోట్ రేడియో హెడ్స్, కేబుల్ తీగలు వంటివి దొంగతనం చేయడం మొదలు పెట్టారు. ఈ మేరకు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. ఈ క్రమంలో రెండు కేసుల్లో మొత్తం 9 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.60 లక్షల విలువజేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రశ్మీపెరుమాళ్ పర్యవేక్షణలో అదనపు డీసీపీ అందె శ్రీనివాస్ ఆధ్వర్యంలో దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జకీర్ హుస్సేన్, కాచిగూడ ఇన్‌స్పెక్టర్ పి. లక్ష్మీకాంత్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రాణం తీసిన ఫొటోషూట్

బొంతపల్లి వీరన్నచెరువులో పడి సూరారం యువకులు మృతి

గుమ్మడిదల, మార్చి 26: హోలీ పండుగను పురస్కరించుకుని చెరువు వద్ద ఫొటో షూట్ చేయడానికి వచ్చిన ఇద్దరు యువకులు చెరువులో మునిగి మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా గుమ్మిడిదల సీఐ సుధీర్‌కుమార్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి వివరాల ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన శ్రావణ్‌కుమార్(17), శంకర్(22) స్నేహితులతో కలిసి సోమవారం హోలీ పండుగ సందర్భంగా బొంతపల్లి వీరన్నచెరువు వద్దకు ఈత కొట్టడానికి వచ్చారు. వీరు స్నేహితులతో మొబైల్‌తో ఫొటో షూట్ చేశారు. శ్రావణ్‌కుమార్, శంకర్ ఈత కొట్టేందుకు చెరువులో దిగి నీటమునిగారు. అక్కడున్న ఆంజనేయులు ఈ ఘటనపై శ్రావణ్ తండ్రి శ్రీనివాస్‌కు, శంకర్ తండ్రి వెంకటేశ్‌కు సమాచారమిచ్చాడు. వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వగా వారు

శ్రావణ్‌కుమార్, శంకర్(ఫైల్)

ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం రాత్రయినా వారి జాడ దొరకలేదు. దీంతో మంగళవారం ఉదయం నుంచి 11.30 వరకు గజ ఈతగాళ్లతో చెరువును గాలించి శ్రావణ్, శంకర్ మృతదేహాలను వెలికితీశారు.

మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): ఎన్నికల అధికారులు, సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయ్యిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. మంగళవారం తన చాంబర్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చే నెల 1, 2వ తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల విధులు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ అందించి, పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 3,986 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.

పోలింగ్ సిబ్బంది కేటాయింపు..

మేడ్చల్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలోనూ మొదటి రాండమైజేషన్ పూర్తి చేసినట్లు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. 2,425 పోలింగ్ కేంద్రాలకు గానూ మొత్తం 13,226 మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

కస్టోడియన్ భూములను స్వాధీనం చేసుకోవాలి

కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడ్చల్, మార్చి 26 (నమస్తే తెలంగాణ): మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కస్టోడియన్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు ఫిర్యాదు చేశారు. కాప్రాలోని 9, 11, 47, 140, 143, 151,153, 676 సర్వే నంబర్లలో 90 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నట్టు రెవెన్యూ రికార్డుల్లో ఉన్నదని, కొందరు కస్టోడియన్ భూములను కూడా కబ్జా చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు కబ్జాలు కాకుండా చూడాలని దేవేందర్ గౌడ్ మంగళవారం కలెక్టరేట్ పేషీలో ఫిర్యాదు చేశారు.

డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు

ఖైరతాబాద్, మార్చి 26 : అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. పాలస్తీనాకు చెందిన సయ్యద్ మహ్మద్ అల్ ఖఫీ, ముంబైకి చెందిన రోమి దేశ వ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్ నిర్వహిస్తున్నారు. గోవాలోని క్రిస్ అనే వ్యక్తి సహాయంతో హైదరాబాద్‌లో పలువురికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. అదే క్రమంలో వినియోగదారులకు డ్రగ్స్ అందించేందుకు హైదరాబాద్‌కు మహ్మద్ అల్ ఖఫీ, రోమి వచ్చారు. పక్కా సమాచారంతో పంజాగుట్ట మెట్రో స్టేషన్ వద్ద వీరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఎండీఎంఎ, ఎక్స్‌టసీ, గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో 31 మంది వినియోగదారులు హైదరాబాద్‌లోనే ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించారు.

రూ.16.04 లక్షలు పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు జిల్లాలో వివిధ ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా.. 16.04 లక్షల నగదును పట్టుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. వీటితో పాటు రూ.2.32 లక్షల విలువ గల వివిధ రకాల వస్తువులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.2.40 కోట్ల నగదు, రూ.35.24 లక్షల విలువ గల వస్తువులను పట్టుకొని సీజ్ చేశారని చెప్పారు. 1336.91 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకొని, 94 మందిపై కేసులు నమోదు చేసి 96 మందిని అరెస్ట్ చేశారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

MEANS OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★ G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★ హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-327981

★ GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★ 5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

PLOT FOR SALE

★ విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146. NT-5745

★ వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ.గజాలు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

★ కల్వకుర్తి మెయిన్ రోడ్‌లో DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు, Indp. ఇండ్లు, 1BHK, 2BHK హౌసెస్, Bank లోన్, స్పాట్ Registration. Ph: 7095344396. NT-319999

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

యాదాద్రి To భద్రాచలం హైవే

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

PLOT FOR BUY/SALE

★ పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

FLAT FOR SALE

★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadi guda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

jobs Apply Now!

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టి॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్హులుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★ I, PATRI GIRIJA KUMARI, W/o. OGIRALA ARJUN hereby declared that before my marriage my name PATRI GIRIJA KUMARI after my marriage my name OGIRALA GIRIJA KUMARI, hence both are one and the same. NT-327985

★ I, ARIJALA LEKHYA D/o ARIJALA YADAGIRI REDDY R/o HNo: 11-9-55, Lakshmi Nagar, Road No 1, Kothapet Cross Road, Saroornagar, Rangareddy, TS-500035. Changed My Name As "ARJALA LEKHYA" NT-327985

పోయినది

★ నేను, మేకల బసంత్ కుమార్, తండ్రి లేటు మేకల బాబయ్య తెలియజేయునది ఏమనగా, ICICI బ్యాంక్ ద్వారా జారీ చేయబడిన నా యొక్క ఒరిజినల్ ID కార్డ్ నెం. 2408790 గలది 6 నెంబర్ జంక్షన్ రోడ్ అంబర్‌పేటకు వెళ్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు: 9391539005. NT-327982

LOST

★ I, Gudipudi Dhanalaxmi W/o Late. G.Dharma Rao R/o H.no: 2-1-249/1, Chandrannakunta area, Suryapet town, Telangana- 508213 I lost my original document number 3698/1986 Sy.No: 148, 149, 150, 151 &115 Situated at Quthbullapur 300 Sqyds my documents missing while I was traveling Kukatpally to Hayathnagar by Auto On 04-03-2024 if any one found please contact. 7330839332 NT-327983

★ I, Katepalli Satyanarayana have lost a cheque on 22/03/2024 with cheque number 545454 of Canara bank issued by Sri Gowri Shankar co. If found call 9989338854 NT-328315

★ I, K.J.Narsimha Rao Plot No.254, Flat No.301, Sai ram Residency, Singareni Colony, Saidabad, Hyderabad-500059. I have lost my original link sale deed document No.1196/05, SRO Banjara Hills, While travelling by service auto from madheenaguda to Miyapur, if found Pls Call: 9885030850 NT-327984

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-683, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, నిజాంపేట్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ముగ్గురు దొంగల అరెస్టు

17 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

జీడిమెట్ల, మార్చి 26: ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న ఇద్దరితోపాటు వారికి సహకరించిన మరో వ్యక్తిని కూడా జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మంగళవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలానగర్ ఎసీపీ జి.హనుమంతరావు, ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస్ రావు, డీఐ విజయ్ నాయక్ వివరాలను వెల్లడించారు. గాజులరామారం డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన గోగుల దేవసహాయం (27), మెదక్ జిల్లా.. ధర్మసాగర్ గ్రామానికి చెందిన రెడ్డి రమేశ్ (27) మధ్య కల్లు దుకాణంలో పరిచయం ఏర్పడింది. సులువుగా డబ్బులు సంపాదించేందుకు వీరిద్దరు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు అలవాటు పడ్డారు. తాళం వేసి ఉన్న బైక్‌లను మారు తాళం చెవితో తాళం తీసి, చోరీలకు పాల్పడ్డారు. అనంతరం చోరీ చేసిన బైక్‌లను కళావతి నగర్‌కు చెందిన మన్నెరాజు (37)కు అప్పగించి డబ్బులు తీసుకుని జల్సాలు చేశారు. సోమవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో దేవ సహాయం, రెడ్డి రమేశ్ కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోలీసుల కంటపడ్డారు. వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 8 వాహనాలు, సూరారం పోలీస్ స్టేషన్ 4, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ 1, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ 1, కామారెడ్డి పోలీస్ స్టేషన్ 1, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ 1, మెదక్ పోలీస్‌స్టేషన్ 1., మొత్తం 17 ద్విచక్ర వాహనాలు చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వీరు దొంగిలించిన బైకులను మన్నెరాజుకు విక్రయించగా.. మన్నెరాజు కామారెడ్డి జిల్లా లింగంపేటకు చెందిన బైక్ మెకానిక్ శివకుమార్ గౌడ్‌కు విక్రయించాడు. శివకుమార్, మన్నెరాజు వద్ద నున్న 17 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అనుమతిలేని ఇంజెక్షన్‌ల విక్రయం

ముగ్గురి అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 26 (నమస్తే తెలంగాణ): కండలు